# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 07 అక్టోబరు, 2026 | పేజీలు : 08


## మొక్కలు నాటి.. పర్యావరణాన్ని కాపాడుదాం



ఎంపి రఘునందన్ రావు

5లో

# భూమి స్వభావానికి అనుగుణంగా పంటల సాగు

- డ్రాగన్ ఫ్రూట్‌తో అధిక లాభాలు
- డ్రిప్ వాడకంతో నీటి పొదుపు
- భూమి, నీరు, మార్కెట్, పంట ఎంపిక అత్యంత ముఖ్యం
- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా వినూత్న ఆలోచనలు
- మెరుగైన ఫలితాలు పొందుతున్న రైతులు

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైతుల కోసం వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టారు. భూమి స్వభావానికి అనుగుణంగా పంటలు సాగు చేయడంతో పాటు డ్రిప్ వాడకం వలన నీటి పొదుపు, డ్రాగన్, కంది పంటల వలన అధిక లాభాలు పొందే మార్గాలను రైతులకు చూపిస్తున్నారు. దీనితో రైతులు సైతం ఆ పంటలపై దృష్టి పెట్టి పెట్టుబడులు తగ్గి లాభాలు వచ్చే పంటల్ని ఎంచుకుంటున్నారు. జిల్లా వ్యవసాయ శాఖకు సరియైన సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు రైతులకు అవగాహన పెంపొందించడం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. నిత్యం తనిఖీల్లో ఉంటున్న జిల్లా కలెక్టర్ విద్యతో పాటు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించడంతో పాటు లాభసాటి వ్యవసాయంపై రైతుల దృష్టి మళ్లించి వారికి సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందుబాటులోకి తీసుకురావడం కోసం ఉద్యానవనశాఖ పాటు, వ్యవసాయ శాఖ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జిల్లాలో పలు ప్రాంతాలను పర్యటించి అక్కడి రైతులు ఎంచుకున్న పంటలు, వాటి సాగు, ఖర్చు, ఫలితాలు, ఆదాయం వంటి వాటిపై ఆరా తీయడంతో పాటు వారికి స్పష్టమైన సలహాలు, సూచనలు చేశారు. జనగామ జిల్లా నర్మెట మండలంలోని గుంటూరుపల్లిలో సాంప్రదాయ సాగుకు భిన్నంగా ఆలోచిస్తూ అధిక నీటి అవసరం ఉన్న పంటకు దూరంగా ఉంటు వైవిధ్య పంటలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామ రైతులు సమిష్టిగా డ్రాగన్ ఫ్రూట్, పత్తి, కంది, కూరగాయాలు సాగు చేస్తూ ఆదాయ మార్గాలను విస్తరించుకుంటున్నారు. ఇక్కడ తక్కువ నీటి వినియోగంతో నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా స్థిరత్వాన్ని సాధిస్తున్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలను సాగు చేయడం వలన మార్కెట్ ధరల్లో మార్పులు వచ్చినా రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు అందుబాటులో ఉంటున్న పరిస్థితి. డ్రాగన్ ఫ్రూట్ వంటి అధిక విలువ, మార్కెట్ కలిగిన పంటలతో పాటు కూరగాయల సాగు చేస్తున్న గుంటూరుపల్లి రైతులు పంటల వైవిధ్యానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



**డ్రాగన్ ఫ్రూట్‌తోఅధిక లాభాలు :** మేకల వెలంగన్‌రెడ్డి డ్రాగన్ ఫ్రూట్‌తో అధిక లాభాలు పొందుతున్నామని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మేకల వెలంగన్‌రెడ్డి తెలిపారు. 1.60 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసున్నామని ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మినష్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ పథకం కింద 2.56 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిందని వివరించారు. డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ఎకరాలకు 2.40లక్షల నుండి 2.50లక్షల రూపాయలు ఖర్చు అవుతుండగా స్థూల ఆదాయం 6.40 లక్షల వరకు ఉందని నికర ఆదాయం 3.90లక్షల నుండి 4.00లక్షల వరకు లభిస్తోందన్నారు. డ్రాగన్ ఫ్రూట్‌తోట ఏర్పాటుకు అవసరమైన పందిరి నిర్మాణ ఏర్పాటుకు ఎకరాకు లక్షా 35వేల రూపాయలు అవుతుందన్నారు. మొక్కలకు 45వేలు, డ్రిప్‌కు 35వేలు, భూమి తయారికి నలభై నుండి యాభై వేలు ఖర్చు అవుతుందన్నారు. రెండో సంవత్సరం నుండి ఎకరాలకు 73వేల రూపాయల వరకు ఆదాయం వస్తుందని, సరియైన నీటి

తరువాయి 2లో

## బాలాజీనగర్‌కు సంక్షేమం..
# ఎన్‌టిఆర్ నగర్‌కు అభివృద్ధి!

### స్మార్ట్ రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి–షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఒకవైపు అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తూ.. మరోవైపు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ బాలాజీనగర్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి – షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని లబ్ధిదారులకు కార్డులు, చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే నాగరాజుకు స్థానిక మహిళలు బతుకమ్మలతో, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్య

తరువాయి 2లో

# విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలకు కృషి

### కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. పట్టణ కేంద్రంలోని మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధనలు, డైట్ మెనూ, యూనిఫాం, నోటు పుస్తకాలు, తదితర అంశాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతీ తరగతి గదిని తనిఖీ చేసి విద్యా బోధనలను పరిశీలించారు. స్టోర్ రూంను పరిశీలించి నిత్యావసర వస్తువుల నాణ్యత, గడువు తేదీలను పరిశీలించారు. స్టోర్ రిజిస్ట్రర్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న డైట్ మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతోనే వేడి చేసి ఆహారాన్ని విద్యార్థినీలకు అందించాలన్నారు. వంట సిద్ధం చేసే సిబ్బందికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు సిద్ధం చేయాలన్నారు. కిచెన్ షెడ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదుల్లో నిరంతరం విద్యుత్, స్వచ్ఛమైన త్రాగునీరు అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యార్థినీలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తుగా వారిని గమనిస్తూ ఉండాలన్నారు. నూతన విద్యా విధానం, టెక్నాలజీ, డిజిటల్ తరగతులు నిర్వహించి అత్యుత్తమ ఫలితాలను సాధించడం కోసం ఉపాధ్యాయినీలు కృషి చేయాలన్నారు. ప్రతీ సబ్జెక్టుతో పాటు ఇంగ్లీష్ సబ్జెక్టుపై ప్రావిణ్యత వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. వసతి గృహం ప్రాంగణంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని, దానికి తాళం ఏర్పాటు చేసి తాళంను ప్రత్యేక అధికారి వద్ద ఉంచాలన్నారు.మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నాగలక్ష్మి , తొర్రూరు ఆర్డీఓ గణేశ్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, ప్రిన్సిపల్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దసరా వేడుకల ఏర్పాట్లు పరిశీలన

### సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్



ప్రజాపక్షం/గూడూరు:మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం హిందూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఘన మైన దసరా వేడుకలకు ఏర్పాట్లు ముమ్మ రంగా కొనసాగుతున్నాయి. రామలీల మైదా నంలో జరగనున్న రావణాసుర వధ రామలీల కార్యక్రమాల ఏర్పాట్లను గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ ఉపస ర్పంచ్ చంటి స్వామి మంగళవారం పరిశీలిం చారు.కొంకటి కవితకు రూ 35 వేల సీఎంఆ ర్ఎఫ్ చెక్కు అదేవిధంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవతో గూడూరు గూడూరు గ్రామంచా యతీ చెందిన కొంకటి కవితకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూ రైన రూ 35 వేల చెక్కును గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అంద జేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూపేద ఆపన్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలి పారు. ప్రజల సమస్యల ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ దృష్టికి తీసెకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో చిట్టి వెంకన్న ఉపసర్పంచ్ చంటి స్వామి బీరం శ్రీపాల్‌రెడ్డి ఎండి రసూల్ రాసమల్ల రాములు శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ జాతీయ సభకు గూడూరు నాయకులు

ప్రజాపక్షం/గూడూరు: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ప్రతినిధుల జాతీయ సభకు గూడూరు మండల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ అధ్యక్షులు మంగళవారం బయలుదే రారు గూడూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్య క్షులు మండుల ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివా ళులర్పించారు. అనంతరం జాతీయ సభలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు బయలుదే రారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మండుల ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జాతీయ సభకు గూడూరు మండలం నుంచి నాయకులు గ్రామస్థాయి ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న కార్యక్ర మాలను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను శ్రీను భాస్కాల ఉపేందర్ బొల్లెపల్లి కుమార్ బొడ యశ్వంత్ చరణ్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు





ప్రజాపక్షం/గూడూరు: నుకోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలను గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారావత్ బాలాజీ గూడూరు గ్రామ పంచా యతీలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో వేర్వురుగా కార్యక్రమాలు నిర్వహిం చారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ నియోజ కవర్గ ప్రజలకు మరింత కాలం సేవలందించాలని నాయ కులు ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషిని వారు ప్రస్తావిం చారు,అనంతరం కాంగ్రెస్ నాయకులు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జన్మది నాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ ప్రజలకు ఉప యోగపడే కార్యక్రమాలు చేపట్టామని నాయకులు తెలి పారు. మరోవైపు గూడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో కూడా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు నిర్వ హించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలి పారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే మరింత ఉన్నత స్థాయికి ఎదిగి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్ల నరేష్‌రెడ్డి బొల్లికోండ మధు వీరస్వామి శంకర్ రాసమల్ల యాకయ్య గ్రామ పంచా యతీ పాలక సభ్యులు చిట్టి వెంకన్న బీరం శ్రీపాల్ రెడ్డి రసూల్ సురేష్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పసరలో మూలపడిన మినరల్ వాటర్ ప్లాంట్

### రెండేళ్లుగా నిరుపయోగం.. పట్టించుకోని అధికారులు పాలకవర్గం

ప్రజాపక్షం/గోవిందరావుపేట: ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన మిన రల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం నిరుపయోగంగా మారి శిథి లావస్థకు చేరుకుంటోంది పసర గ్రామపంచాయతీ పరి ధిలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ గత రెండేళ్లకు పైగా కాలంగా మూతపడి ఉండటంతో యంత్రాలు తుప్పు పట్టి చెదలు పడుతున్నాయి ప్రజాధనం వృథా అవుతున్నా సంబంధిత అధికారులు గ్రామ పంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు గ్రామంలోని ప్రజలకు తక్కువ ఖర్చుతో శుద్ధి చేసిన మినరల్ వాటర్ అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ నిర్వహణ లోపంతో మూలన పడింది చాలా కాలంగా వినియోగంలో లేకపోవడంతో ప్లాంట్ పరిస రాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు పరికరాలు సైతం చెదలు పట్టే పరిస్థితికి చేరుకున్నాయని స్థానికులు చెబుతు న్నారు ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఇలా నిరుపయోగంగా వదిలేయడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఒకవైపు తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరో వైపు అందుబాటులో ఉన్న ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకు రావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని వారు ఆరోపి స్తున్నారు ప్లాంట్ నిర్వహణకు అవసరమైన మరమ్మతులు చేపట్టి విద్యుత్ నీటి సరఫరా తదితర సౌకర్యాలను పునరు ద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ స్తులు కోరుతున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికా రులు పాలకవర్గం స్పందించి సమస్యను పరిష్కరించి మిన రల్ వాటర్ ప్లాంట్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాపక్షం/ములుగు: మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ప్రతి విద్యార్థి ఆరోగ్యకరమైన, చైతన్యవంతమైన యువశక్తిగా ఎదిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావా లని జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రంజిత్ పిలుపునిచ్చారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధి కారి ఆదేశాల మేరకు బండారుపల్లి తెలంగాణ గురుకుల కళాశాలలో 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలను వివ రించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిరోజూ గంట చేసే వ్యాయామం, ఏడుగంటల నిద్ర, పోషకాహారం తీసు కోవడంతో పాటు యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని తెలిపారు. అనంతరం విద్యార్థు లతో మత్తు పదార్థాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ రవితేజ మాట్లా



డుతూ దురలవాట్లకు దూరంగా ఉండడంతో పాటు హెచ్ ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకా హార ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్, అసిస్టెంట్ ప్రిన్సిపల్ స్వప్న, ఉపా ధ్యాయులు, హెచ్ఐవి...ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందరావుపేటలో ఘనంగా సేవా సంకల్ప అభియాన్

### అంగన్వాడీ చిన్నారులకు బిస్కెట్ల పంపిణీ టీచర్లకు ఘన సన్మానం

ప్రజాపక్షం/గోవిందరావుపేట:భారత ప్రధాని నరేంద్ర మోదీ 77వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భార తీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల రోజుల సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా గోవిందరా వుపేటలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు బీజేపీ మండల మోర్చా అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ సేవా సన్మానం కార్యక్ర మాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా గోవిందరావు పేటలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు అనంతరం అంగన్వాడీ టీచర్లను శాలు వాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మహిళా మోర్చా నాయకులు మాట్లాడుతూ..చిన్నారుల సంక్షేమం అంగన్వాడీ సిబ్బంది సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## భూమి స్వభావానికి అనుగుణంగా పంటల సాగు

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్యం, పోషకాల వినియోగం, కలుపు నియంత్రణ, తెగుళ్ల నివారణ వంటి శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ స్థిరమైన దిగుబడ లులు సాధిస్తున్నామని వివరించారు.

**కూరగాయల సాగుతో లాభాలు :** : రైతు షా బాలరెడ్డి డ్రాగన్ ఫ్రూట్‌తో పాటు కూరగాయలు, పత్తి, కంది సాగుతో అధిక లాభాలు ఆర్జిస్తున్నామని షా బాలరెడ్డి తెలిపారు. టమాటా సాగుతో ఎకరాకు 96వేల 966 రూపాయలు వ్యయం కాగా 4.80లక్షల స్థూల ఆదాయం వచ్చిందని, 3.83లక్షల వరకు నికర లాభం లభించింద న్నారు. వంకాయ సాగుకు 81వేల 131 రూపాయలు వ్యయం కాగా పెట్టుబడి పోగా 2.76లక్షల ఆదాయం సమకూరిదన్నారు. మిరపతో ఎకరాలకు 76వేల 741 రూపాయలు ఖర్చు కాగా ఖర్చులు పోగా 2.23లక్షల వరకు నికర రాబడి వచ్చిందన్నారు. ఫ్రెంచ్ బీన్స్, అమరాంతస్, బీరకాయ, సొరకాయ, కాకరకాయ వంటి వాటితో అధిక లాభాలు వస్తున్నాయని, పత్తి సాగుకు ఎక రాకు 35వేల ఖర్చు అవుతుందగా 67వేల 500 రూపాయల స్థూల ఆదాయం రాగా ఖర్చులు పోగా 32వేల 500 రూపాయల మిగులు ఉందన్నారు. నీటి పొదుపుతో పాటు భూమి పోషకాలకు అనుగు ణంగా వైవిధ్య సాగుతో అధిక లాభాలు ఆర్జిస్తున్నట్లు షా బాలరెడ్డి వివరించారు.

**భూమి స్వభావానికి అనుగుణంగా పంటల సాగు :** కలెక్టర్ సందీ ప్‌కుమార్ ఝూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు అధిక విలువ, అధిక ఆదాయం అందించే ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ వివరించారు. డ్రాగన్ ఫ్రూట్ వంటి అధిక విలు వైన పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. పంటల వైవిధ్యాన్ని పాటిస్తూ భూమి స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కూరగాయలు, ఉద్యాన పంటలు, పత్తి కంది వంటి పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. ఆధునిక సాగు పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్ సమతుల్య పోషకాల వినియోగం, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులతో సాగు వ్యయాన్ని తగ్గించి దిగుబ డులు, నికర ఆదాయాన్ని పెంచుకోవచ్చునని వివరించారు.

## బాలాజీనగర్‌కు సంక్షేమం.. ఎన్‌టిఆర్ నగర్‌కు అభివృద్ధి!

(మొదటి పేజీ తరువాయి)

అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్య వేక్షిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగు తున్నామని స్పష్టం చేశారు.బాలాజీనగర్ కార్యక్రమం అనంతరం ఎన్టీఆర్ నగర్‌లో రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పనులు చేపడుతున్నామని తెలి పారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, చేపట్టిన పనులు నాణ్యతా ప్రమా ణాలతో పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. సంక్షేమం ప్రతి ఇంటికి.. అభివృద్ధి ప్రతి వీధికి అనే లక్ష్యంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు పేర్కొన్నారు.14వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, మాజీ కార్పొ రేటర్ సులోచన సారయ్య,ఎస్సీ సెల్ చైర్మెన్ సిలువేరు శ్రీనివాస్, ఆరే పల్లి మాజీ పాక్స్ చైర్మన్ బుద్దే పెద్దన్న,సీనియర్ నాయకులు జానీ,శంకర్, రాజేష్, శివపటేల్,స్టాలిన్,ఫైసా మహేష్,పిట్ట సుధీర్, సయ్యాజీ,కడప నాగలక్ష్మి , డివిజన్ ముఖ్య నాయకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్దిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బయ్యక్కపేట పాఠశాలను సందర్శించిన ఐటిడిఎ పిఒ

ప్రజాపక్షం/ములుగు: బయ్యక్కపేట గిరిజన సంక్షేమ ప్రాథమికో న్నత పాఠశాలను ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారి నోట్‌బుక్స్, అభ్యసన స్థాయి విద్యాప్రగతిని పరిశీలించారు. క్రమం తప్పకుండా పాఠశా లకు హాజరై చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్, డార్మిటరీ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు, పరి శుభ్రమైన వాతావరణం కల్పించాలని పాఠశాల సిబ్బందికి సూచిం చారు. విద్యార్థుల హాజరు, అభ్యసన ప్రగతిపై నిరంతరం దృష్టి పెట్టా లని ఆదేశించారు.

## రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ బలోపేతంతోపాటు రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, దయాకర్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీమాతో ధీమా...
## కుటుంబానికి ఆర్థిక భరోసా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన పొర్ల మల్లయ్య ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో మల్లయ్య కుటుంబానికి రూ.6.72లక్షల భీమా చెక్కును మంగళవారం పాలకుర్తి సీఐ భరత్ సుమన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భాలలో భీమా కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకింది అనిత, శ్రీరామ్ లైఫ్ ఇన్సరెన్స్ వరంగల్ బ్రాంచి మేనేజర్ వినయ్, ఏజెంట్ రాజు, పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.15వేల విలువైన హెచ్‌పీ ప్రింటర్‌ను బహుకరణ చేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సౌకర్యాలు విద్యాప్రమాణాల పెంపుదలకు సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, అదే గ్రామానికి చెందిన మండల కేంద్రంలోని టెంపుల్ కాలనీ హెచ్ఎం ఇమ్మడి అశోక్ అందజేశారు. ఈ ప్రింటర్ విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్య ప్రకాశ్, ఉప్పలయ్య, వెంకట నరసయ్య, వనజారాణి, శ్రీనివాస్, రజిత, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో బిఎల్వోలు శ్రద్ధ వహించాలి

### పరకాల ఆర్‌డిఒ డిఎస్ వెంకన్న

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై బీఎల్ఓలు పూర్తి గా శ్రద్ధ కలిగి ఉండాలని పరకాల ఆర్డీవో డి.ఎస్.వెంకన్న అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బీఎల్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సర్ ప్రక్రియ పరకాల నియోజవర్గం 100% సర్ ప్రక్రియ పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, ఇందుకు కృషి చేసిన బీఎల్ఓలు, సూపర్ వైజర్లు, ఏఈఆర్వో, తహసీల్దార్ లకు, అన్ని విధాల సహకరించిన ప్రజలకు అభినందనలు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలోనూ బీఎల్ఓలు ఉత్సాహంగా పాల్గొని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.

## బిసిహక్కుల సాధన కోసం బిసిలంతా రాజకీయాలకతీతంగా ఏకం కావాలి

### ప్రచార యాత్ర ప్రారంభిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** బిసిల హక్కుల సాధనకు రాజకీయాలకతీతంగా బిసికులాలన్నీ ఏకం కావాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట రాములు అన్నారు. బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన సంగెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ప్రచార యాత్రను జండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, బిసి హక్కుల సాధన సమితి సంగెం మండల నాయకులు బక్కం రాజు జున్ను సాంబయ్య, వరంగల్ మండల, అధ్యక్ష, కార్యదర్శులు పరికరాల రమేష్, కట్కోజు చంద్రశేఖర్ లతో కలిసి బీసీ హక్కుల సాధన సమితి ప్రచార యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ప్రైవేటు రంగంలో కూడా బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో ఎన్నికల్లో బీసీల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం చేసి కేంద్రానికి పంపించి ఇన్ని రోజులు అవుతున్నా నాలుగు పార్లమెంటు సమావేశాలు పూర్తయినా ఏ ఒక్కనాడు పార్లమెంటు సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదన్నారు. ఈ అగ్రకుల పార్టీల కుట్రలను ఇప్పటికైనా బిసి కులాలు గమనించి రాజకీయాలకతీతంగా ఏకమై మన హక్కుల సాధనకు ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడానికి బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా 2 వ మహాసభలు వరంగల్ పట్టణంలోని శివనగర్ రాజశ్రీ గార్డెన్ లో అక్టోబర్ 16న జరుగుతున్నాయన్నారు ఈ మహాసభలకు సంగెం మండలంలోని బిసి కులాల యువత, మేధావులు ఈ మహాసభలో పాల్గొని బిసిల భవిష్యత్తు కోసం జరిగే కార్యాచరణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటుకుల ప్రభాకర్, మెట్టుపల్లి స్వామి, రాములు, గుండేటి కొంరయ్య, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## సఖి వన్‌స్టాప్ సెంటర్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి దరఖాస్తులు

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ జిల్లాలో సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో 13 పోస్టులు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098లో 8 పోస్టులు, ప్రభుత్వ బాలల గృహంలో 6 పోస్టులు భర్తీ క్రమంలో ఒక సంవత్సరం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించేందుకు ఒక ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీని ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన చేస్తూ ఎంపికైన ఏజెన్సీకి సిబ్బంది వేతనంపై 2.50 శాతం కమీషనర్ నిర్ణయించడం జరిగిందన్నారు. ఏజెన్సీ యజమాని, మేనేజింగ్ పార్ట్నర్, డైరెక్టర్ ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు నిర్వహించే రాత పరీక్షకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ, జిఎస్‌టి చెల్లింపులకు సంబంధించిన రాకార్డులను పరిశీలించడంతో ఆపటు అదే రోజున మౌఖిక పరీక్ష కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధరఖాస్తుదారులు రూ.25000 ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, నిర్ణీత నమూనాలో రూపొందించిన ధరఖాస్తులను సీల్డ్ కవర్‌లో జనగామ ఐడిఓసి కలెక్టరేట్‌లోని ఇన్‌వార్డ్ సెక్షన్‌లో ఈ నెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. మిషన్ శక్తి కింద సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో 13 పోస్టులకు ధరఖాస్తులు మిషన్ శక్తి పథకం కింద జనగామలోని సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో 13 పోస్టులకు అవుట్ సోర్సింగ్ ప్రాతినిధికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. సెంటర్ అడ్మినిస్ట్రేషన్1. సైకో సోషల్ కౌన్సిలర్ 1, కేస్ వర్కర్ 2, పారా లీగల్ పర్సన్ 1,పారా మెడికల్ పర్సనల్ 1, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఆఫీస్ అసిస్టెంట్ 1. మల్టీ పర్పస్ స్టాఫ్ 3, సెక్యూరిటీ గార్డులు, నైట్ గార్డ్ 3 పోస్టులు ఖాళీగా ఉండగా వాటి కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థుల వయస్సు ఈ నెల 1 నాటికి 21 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు ఉండాలని, ఎంపిక ప్రక్రియలో నెగెటివ్ మార్కింగ్‌తో కూడిన రాత పరీక్ష నిర్వహించనున్నామన్నారు. రాత పరీక్ష ఈ నెల 11న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో ఉంటుందన్నారు. అభ్యర్థులు రాత పరీక్షకు హాజరయ్యే సమయంలో తమఅసలు ధృవపత్రాలు వెంట తీసుకురావాలన్నారు. ధరఖాస్తులను ఈ నెల 6వ తేదీ నుండి 10వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు ఐడిఓసిలోని కలెక్టరేట్ ఇన్‌వార్డ్ సెక్షన్‌లో స్వీకరించనున్నట్లు తెలిపారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

### సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి కోరారు. రామ్ నగర్ లోని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా హనుమకొండ జిల్లా పరిధిలోని పట్టభద్రులు రాబోయే గ్రాడ్యుయేట్ ఎలక్షన్సను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే అర్హులైన ప్రతి పట్టభద్రుడు ముందుగానే ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళలు, నిరుద్యోగ పట్టభద్రులు తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా నమోదు చేసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక ముఖ్యమైన బాధ్యత అని, తమ సమస్యలు, హక్కులు, భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి ఎన్నికలు ఒక కీలకమైన అవకాశం అని అన్నారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకొని, తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో కూడా నిర్ధారించుకోవాలని జి. ప్రభాకర్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాగుల రమేష్, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మంద సంపత్, డి.తిరుపతి, ఎల్.దీప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న ముళ్ళ పొదలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ రెండో డివిజన్లోని గుండ్ల సింగారం పరిధిలోని జివిఎస్సార్ కాలనీ వెళ్లే రోడ్డు అడ్డంగా తుమ్మ చెట్లు, రోడ్డుకిరువైపులా చెట్లు పెరిగి వచ్చే పోయే కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడంతో పాటు, పాములు,తేళ్ల తిరగడంతో పాటు దసరా ఉత్సవాలు, బతుకమ్మ పండుగకు ఆడుకునే మహిళలకు ఇబ్బందిగా ఏర్పడం అవుతుంది అని, జివిఎస్సార్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ మున్సిపల్ శాఖ తెలియజేయడం జరిగింది. రెండో డివిజన్ ఇన్చార్జి సానిటరీ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్,మున్సిపాలిటీ జెసిబి పంపించి జవాన్ బాబు దగ్గర ఉండి చెట్లను తొలగించడం జరిగింది.

## ఎల్లాపూర్‌లో స్వచ్ఛ భారత్

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా మండలం ఎల్లాపూర్ గ్రామంలోని జడ్ పి హెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్, పరిశుభ్రత కార్యక్రమాన్ని 2వ రోజుఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై విద్యార్థులు ప్రజలకుఅవగాహనకల్పించారు.

## ములుగు మున్సిపాలిటీలో దసరా పేరిట రూ.11 లక్షల గోల్‌మాల్..?

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మున్సిపాలిటీలో చైర్మన్, కమిషనర్ల తీరుపై 7వ వార్డు కౌన్సిలర్ బైకాని సునీత ఓదెలు సంచలన ఆరోపణలు చేశారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం లక్ష దాటితే టెండర్ పిలవాల్సి ఉండగా, ఎలాంటి కౌన్సిల్ తీర్మాణం లేకుండా దసరా ఖర్చుల పేరుతో రూ.11 లక్షల నుండి రూ.30లక్షల వరకు చైర్మన్, కమిషనర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మిగతా 19 మంది కౌన్సిలర్లకు తెలియకుండా నర్సంపేట వారితో చీకటి ఒప్పందం చేసుకుని కమిషన్ల కోసం తోపుకుంట కట్ట మీద 15 రోజులుగా ఎవరికీ తెలియకుండా ఆర్చ్ గేటు కట్టిస్తున్నారని విమర్శించారు. ఈ అవినీతిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ములుగు మున్సిపాలిటీలో జరిగే గందరగోళాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు.

## జాతీయ అవార్డు గ్రహిత చంద్రకళకు ఎస్ఐ తిరుపతి సత్కారం

**ప్రజాపక్షం/వెంకటాపురం (నూగురు) :** జాతీయ అవార్డు ఛాయాచిత్ర గ్రహీత చంద్రకళ సదాశివ ప్రసాద్ ను ఎస్ఐ తిరుపతి ఆత్మీయంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా నాగార్జున యూనివర్సిటీలో "జై జవాన్ జైకిసాన్" నినాదంతో చంద్రకళ రూపొందించిన ఛాయాచిత్రానికి లభించిన "భారతీయ వారసత్వం మారియు దేశభక్తి పురస్కారం" గురించి ఆయన తెలుసుకున్నారు.జాతీయ ఛాయచిత్రంలో దేశభక్తిని చాటుతున్నరైతు కొప్పుల కృష్ణ నుశాలువాతో సత్కరించారు. కొప్పుల మహేష్, రాము, వేల్పుల కిషోర్‌పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు టి రవీందర్ వినీలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పాఠశాలలో వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు భోజనాలపై ఉపాధ్యాయులు తనిఖీ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## చేర్యాల మార్కెట్ కమిటీ డైరక్టర్లుగా మహిపాల్ రెడ్డి, ప్రకాష్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్లుగా బచ్చన్నపేట మండలానికి చెందిన గార్లపాటి మహిపాల్ రెడ్డి, ఇరుగు ప్రకాష్ ప్రమాణ స్వీకారం చేశారు. చేర్యాల మార్కెట్ యార్డులో నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి బాధ్యతలు చేపట్టారు. రైతులకు అందుబాటులో ఉంటూ పంటలకు గిట్టు బాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పనిచేస్తామని పేర్కొన్నారు.

## ఎంఎస్ఎఫ్ జాతీయ సదస్సుకు బచ్చన్నపేట విద్యార్థులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న రెండు తెలుగు రాష్ట్రాల ఎంఎస్ఎఫ్ జాతీయ సదస్సుకు బచ్చన్నపేట మండలానికి చెందిన విద్యార్థులు తరలివెళ్లారు. నాయకులు రాజేష్, అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, కళ్యాణ్, నిఖిల్, విజయ్, అఖిల్, శ్రీధర్, ఉన్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్

**ప్రజాపక్షం /జనగామ :** రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ శాఖలో జారీ చేసిన సబ్ ఇన్స్‌పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి డాక్టర్ విక్రమ్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ పొందవచ్చునన్నారు.ధరఖాస్తుదారులు అప్లికేషన్ అకనాలెడ్జ్‌మెంట్ ఫారం, ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికేట్, టిసి, కులం, ఆదాయం, రెసిడెన్షియల్, ఆధార్ కార్డు అవసరమైన ఇతర ధృవీకరణ పత్రాలను షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్, ఆర్‌టిసి కాలనీ వడ్డేపల్లి, హన్మకొండలో సమర్పించాలన్నారు.వివరాల కోసం 9160606862 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పనులు పరిశీలించిన ఎంపిడిఒ



**ప్రజాపక్షం/ఖానాపురం:** ఖానాపురం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులను ఎంపిడిఓ అద్వైత, ఏఈ పిఆర్ ఉదయ్ పరిశీలించారు. పాఠశాల భవనాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఘంపేట, రంగాపూర్ గ్రామ పంచాయతీలను సందర్శించి వీవో భవనాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘంపేట సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి అబేదా, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న చెరువు ప్రాంగణం



**ప్రజాపక్షం/నెక్కొండ:** బతుకమ్మ వేడుకలకు ముందే నెక్కొండ చెరువు ప్రాంగణాన్ని సౌకర్యవంతంగా తీర్చిదిద్దే పనులపై దృష్టి సారించారు. నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సూచన మేరకు ఆయన సోదరుడు అజయ్ చెరువు వద్ద బతుకమ్మ ఆట స్థలాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. మెట్ల ముందు సిసి ప్లాట్‌ఫామ్‌తో పాటు బతుకమ్మ ఆడే ప్రదేశంలో సిసి ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, వార్డు సభ్యుడు భూక్య రవి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములకు పట్టాలు అందించాలని ఆర్‌డిఒకు వినతి



**ప్రజాపక్షం/ఖానాపురం:** ఖానాపురం మండలంలోని ధర్మారావుపేట, మంగళవారిపేట, బుధరావుపేట గ్రామాల్లోని రెవెన్యూ భూములకు సంబంధించి అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో పిఏసిఎస్ చైర్మన్ వల్లె శ్రీనివాస్ యాదవ్ నర్సంపేట ఆర్‌డిఓకు వినతి పత్రం అందజేశారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించి, అర్హులైన వారికి పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదురు కుమారస్వామి, బొమ్మగాని నవీన్, నునావత్ మోహన్, దేవేందర్, మాజీ ఎంపిటిసి మూడు పుల్‌సింగ్, ఉప సర్పంచ్‌లు కొనకటి రాజు, బాషబోయిన రాజు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పులిగిల్ల నాగరాజు యాదవ్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతుల డబ్బుల ఎక్కడ ?

### గన్నీ సంచులు, మక్కల రవాణా బకాయిలపై ఆర్‌డిఓకు వినతి



**ప్రజాపక్షం/నెక్కొండ:** పంట అమ్మిన రైతుకు డబ్బు అందడంలో ఆలస్యం ఎందుకంటూ రైతుల తరుపున అధికారులను ప్రశ్నిస్తూ ఎంఆర్‌పిఎస్ టిఎస్ ప్రతినిధులు నర్సంపేట ఆర్‌డిఓకు వినతిపత్రం అందజేశారు. నెక్కొండ పిఏసిఎస్ కార్యాలయంలో ఆర్‌డిఓను కలిసి రైతులకు రావాల్సిన బకాయిల అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. గన్నీ సంచుల వినియోగానికి సంబంధించి రైతులకు చెల్లించాల్సిన నగదు ఇంకా అందలేదని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మక్కలకు సంబంధించిన రవాణా ఖర్చులు కూడా రైతులకు చెల్లించాల్సి ఉందని ఈదునూరి యాకయ్య, వద్దూరి కుమార్‌లు తెలిపారు. బకాయిలు ఎవరికి ఎంత చెల్లించాలి?ఎప్పుడు చెల్లిస్తారు? అనే వివరాలు రైతులకు స్పష్టంగా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు చెల్లింపులు పొందాల్సిన రైతుల జాబితాను గ్రామ పంచాయతీ, మార్కెట్ కార్యాలయం, పిఏసిఎస్ నోటీస్ బోర్డులతో పాటు రైతు వేదికల వద్ద కూడా ప్రదర్శించాలని ఆర్‌డిఓను కోరారు. జాబితా బహిరంగంగా ఉంటే రైతులకు తమ పేర్లు, చెల్లించాల్సిన మొత్తంపై స్పష్టత వస్తుందని తెలిపారు. రైతుల నుండి వచ్చిన సమస్యలను ఆర్‌డిఓ సానుకూలంగా విని, బకాయిల చెల్లింపులపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య, జిల్లా అధ్యక్షుడు వద్దూరి కుమార్, తదితరులు ఉన్నారు

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె



బిఆర్‌టియూ వరంగల్ అధ్యక్షుడు గోనె యువరాజు

**ప్రజాపక్షం/ నర్సంపేట:** ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టో హామీ నెలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం వెంటనే ఇవ్వాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు డిమాండ్ చేశారు.మంగళవారం ఆశ డే సందర్భంగా పలు ప్రైమరీ హెల్త్ సెంటర్లను విజిట్ చేసి వారితో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆశా వర్కర్‌కు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేటికీ వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న ఒక్క హామీ నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే పిఆర్సిలోకి ఆశా వర్కర్లను తీసుకువస్తే ఈ ప్రభుత్వం ఇప్పటికి పిఆర్సి ప్రకటించకపోగా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డి ఏ లను దసరాకు ఇస్తామని ప్రకటించిందన్నారు. మరి డిఏలు ,లేని ఆశా వర్కర్లకు స్కీం వర్కర్లకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనం ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనకడుగు వేయరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆశాలతో జాబు చాట్ లో లేని పారితోషకం వర్తించని పనులను అనేకం చేపిస్తున్నారని ఆశాలతో సబ్ సెంటర్ డ్యూటీ చేయాలని కొద్ది మంది మెడికల్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, జిల్లా నాయకురాలు సుజాత ,రమ, రజిత, రమ్య ,జ్యోతి ,కవిత, జ్యోత్స్న ,సృజన తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్‌ఫార్మర్‌కు స్తంభాలు సిద్ధం..విద్యుత్ మాత్రం ఎక్కడ?



**ప్రజాపక్షం/నెక్కొండ:** రైతుల వ్యవసాయ బావులకు విద్యు త్ సౌకర్యం కల్పించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మన్ ఏర్పాటు పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా..నేటికి ట్రాన్స్‌ఫార్మర్ మాత్రం బిగించకపోవడంతో రైతులకు నిరాశే మిగిలింది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలోని మిట్ట కాలువ ప్రాతంలో రైతు అందాల అశోక్‌కు చెందిన వ్యవసాయ భూమి వద్ద ఈ పరిస్థితి నెలకొంది. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ పనులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన విద్యుత్ స్తంభాలు, ఇతర నిర్మాణ పనులు చేపట్టి ప్రదేశాన్ని సిద్ధం చేశారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సిన అసలు పని మాత్రం ఇంకా పూర్తి కాలేదు. నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తే వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా అందే అవకాశం ఉన్నప్పటికి, కాంట్రాక్టర్ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. స్తంభాలు నిలబెట్టి, పనులు సగంలో వదిలేయడమేనా అభివృద్ధి పనుల తీరు? అంటూ రైతులు నిలదీస్తున్నారు.

**పర్యవేక్షణ ఏది?**

కాంట్రాక్టర్ పనులు చేస్తుంటే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పూర్తి చేయించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతోనే జాప్యం జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి, కాంట్రాక్టర్‌తో పెండింగ్ పనులు పూర్తి చేయించి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే బిగించి రైతుల వ్యవసాయ బావులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# బతుకమ్మ, విజయదశమి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బతుకమ్మ నవరాత్రులు, విజయదశమి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎంఎల్‌ఏ కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉత్సవాల ఏర్పాట్లపై ఉర్సు రంగలీల మైదానంలో పోలీస్ కమిషనర్ శ్వేత, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషన్ టి వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్ తదితరులతో సమావేశం నిర్వహించారు.

**5 నుండి 6వేల మందికి ఏర్పాట్లు**

విజయదశమి సందర్భంగా రాంలీల మైదానంలో నిర్వహించి రావణ వధ కార్యక్రమానికి సుమారు 5వేల నుండి 6వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత రెండేళ్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భద్రత, ట్రాఫిక్, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్యం, అగ్నిమాపక ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేతా మాట్లాడుతూ గతంలో నిర్వహించిన బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లలో ట్రాఫిక్ డైవర్షన్, ట్రాఫిక్ జామ్ నియంత్రణ ఏర్పాట్లలో పోలీస్ యంత్రాంగం ఉత్సవ కమిటీ సహకరిస్తుందని అన్నారు. కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ ట్రాఫిక్, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సౌండ్ నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని, చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి కవిత, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, డిఆర్‌ఓ విజయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులపై టీచర్ దాష్టీకం ఆరోపణలు

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల కేంద్రంలోని ఓ రెసిడెన్షియల్ హాస్టల్‌లో 5వ తరగతి విద్యార్థులను రజిని అనే టీచర్ విచక్షణారహితంగా కొట్టినట్లు వస్తున్న ఆరోపణలపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. చిన్నారులపై శారీరక, మానసిక వేధింపులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థుల భద్రత, పర్యవేక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసి, భయరహిత వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించేలా అధికారులు వెంటనే స్పందించాలని వినోద్ కుమార్ కోరారు.

## గౌడ కులస్తులను సాంఘిక బహిష్కరణ చేయడం అమానుషం



**ప్రజాపక్షం/నర్సంపేట:** విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల పేరుతో గౌడ కులస్తులను సాంఘీక బహిష్కరణ చేయడం అమానుషమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. మోకుదెబ్బ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నర్సంపేట పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామాల్లో అగ్రవర్ణ కులాలకు చెందిన కొందరు వ్యక్తులు గౌడ కులస్తులను చెందిన భూములను లాక్కొని సాంఘీక బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించడం దారుణమన్నారు. అందుకు స్థానిక ఏసిపి, ఎస్సై అగ్రవర్ణాలకు వత్తాసుపలుకుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గౌడ కులస్తులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దెల అధ్యక్షుడుసాంబయ్య, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, నర్సంపేట పట్టణ తాబేటి శ్రీనివాస్ గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు గోడిశాల మల్లయ్య గౌడ్, జిల్లా కోశాధికారి మర్ధ గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రాన్సిస్ 800 సంవత్సరాల వేడుకలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ ఓ సిటీ గాంధీనగర్ పునీత ఆసీస్ పుర ఫ్రాన్సిస్ 800 సంవత్సరాల మరణ స్మరణ జూబ్లీ వేడుకలు పునీత అసిస్ పుర ఫ్రాన్సిస్ దేవాలయంలో విచారణ గురువు ఫాదర్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా వరంగల్ పీఠాధిపతులు మహా ఘన విజయ్ పాల్‌ని కోలాటంతో స్వాగత గీతాలతో పార్యేట్ నిర్వహణతో నృత్యాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిధులు విజయ పాల్ దివ్య బలి పూజతో వేడుకలు ప్రారంభించారు. నూతనంగా విశ్వాసంలోకి అడుగుబెడుతున్న బాలబాలికలు, యువతీ యువకులు అందరినీ ఆశీర్వదిస్తూ పండగ శుభాశీస్సులు దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఫాదర్ ఇన్నారెడ్డి, ఫాదర్ జాన్, ఫాదర్ ఆరోగ్యం, ఇతర గురువులు, సంఘస్తులు, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఇటీవల అకాల మరణం చెందిన పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. నఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్చార్జి లు మోటూరి రవి, కట్ల సుదర్శన్ రెడ్డి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి,వల్లాల కర్ణకార్, అల్లి రవి, మాజీ సర్పంచ్ బానోతు శంకర్, ధరావత్ బద్దు, ఇప్పల్ తండ ఉప సర్పంచ్ దారావత్ సురేందర్, జై కిసాన్, పితావత్ కిషన్ నాయక్, బానోతు రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** ఓటు హక్కును, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవ్ డెమోక్రసీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, వామపక్ష పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

**ప్రజాపక్షం/బెజ్జంకిః** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 65 మంది లబ్ధిదారులకు రూ.25.49 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు,41 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు 12 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మెన్ దామోదర్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, నాయకులు బైర సంతోష్, రావుల నర్సయ్య, బొనగం రమేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో నాలుగు రోజుల క్రితం మృతిచెందిన రెండు కుటుంబాలకు వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి దాసరి అంజయ్య కుటుంబానికి రూ. 5వేలు, ఈరన్ సాయమ్మ కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం చొప్పున మొత్తం రూ. 10వేలు అందజేసి వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల ఆలయ కమిటి ఛైర్మన్ పెద్దపులి ఆంజనేయులు, మాజీ ఛైర్మన్ పిల్లి శివకుమార్, వార్డు సభ్యులు బుచ్చి బాలెష్, ఈరన్ రాజు, గుర్రాల శంకర్, మొనెగారి సత్తయ్య, కర్రె సాయిలు, దాసరి కృష్ణ, దాసరి వీరేశ్, దాసరి కుమార్, ముంద్రాతి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# శ్రీనిధి రుణాలు సద్వినియోగం

**ప్రజాపక్షం/ రేగోడు:** మండల కేంద్రంలో మంగళవారం ఎపిఎం సాయిలు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు బ్యాంకు రుణాలతో శ్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం మహిళా గ్రూప్ సిసిలు, విఎలను సంప్రదించాలని అన్నారు

# కోనో కార్పస్ చెట్లపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని కోనోకార్పస్ చెట్లపై నాలుగు వారాల్లో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా సంబందిత అధికారులను ఆదేశించారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన గ్యాదగోని చక్రదర్‌గౌడ్ పిటిషన్ దాఖలు చేయగా ఇరువక్షాలు వాదనల అనంతరం న్యాయస్థాన ఆదేశాలు చేసింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చక్రదర్ గౌడ్ మాట్లాడుతూ తాను సమర్పించిన వినతిని పరిశీలించి, చట్టప్రకారం చర్యలు పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కోనోకార్పస్ చెట్ల వల్ల ప్రజారోగ్యం, పర్యావరణంపై కలుగుతున్న ప్రతికూల ప్రభావాలను పరిశీలించి, వాటి తొలగింపు, స్థానిక వృక్షజాతులతో భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరుతూ 9సెప్టెంబర్ 2026న సంబంధిత అధికారులకు వినతులు సమర్పించినట్లు తెలిపారు. అధికారులు వాటిని స్వీకరించినప్పటికీ చర్యలు చేపట్టకపోవడంతో హైకోర్టును ఆశ్రయించినట్లు వివరించారు. సిద్దిపేటలో నాలుగు వారాల్లో కోనోకార్పస్ చెట్లను తొలగించాలని ఆదేశించినట్లు తెలిపారు. కోనో కార్పస్ చెట్ల తొలగింపు ఆదేశాలు స్థానిక ప్రజాప్రతినిధులకు చెంప పెట్టులాంటిదన్నారు. కోనోకార్పస్ చెట్లను పట్టణంలో ఇష్టానుసారంగా నాటి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు.

# విఓఎపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### వెలుగు విఓఎల సంఘం సిఐటియు కొండపాక మండల కమిటీ



**ప్రజాపక్షం/కొండపాక :** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పికె మల్లెపల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలో ప్రజలు చూస్తుండగా ప్రజల సమక్షంలో విధి నిర్వహణలో ఉన్న దళిత మహిళ వివోఏ గనిపల్లి మాధవి పై దాడి చేయడానికి నిరసిస్తూ కొండపాక తహసిల్దార్ కార్యాలయంలో ఉపతహసిల్దార్ లావణ్య రెడ్డికి వివోఏల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నటువంటి వివోఏ గనిపల్లి మాధవి పై దాడి చేయడం హేమమైన చర్య అని మండిపడ్డారు. గ్రామసభలోనే అ హంకారంతో ఒక మహిళ అని చూడకుండా దాడి చే యడం సిగ్గుచేటు అన్నారు. అలాంటి వ్యక్తులను ప్రోత్సహించి ప్రభుత్వం ముందుకెళ్లడం తగదన్నారు. ఆ దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించి గనిపల్లి మాధవికీ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. వెంటనే దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వెలుగు వివోఏల సంఘం సిఐటియు కొండపాక మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో వారిని అరెస్టు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుష్ప, భాగ్యశ్రీ, లావణ్య, అనిత, మహాలక్ష్మి, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన

### వైస్ ప్రిన్సిపాల్ డా. సుచిత్ర సింగ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ) సంగారెడ్డిలో మొదటి సంవత్సరం విద్యార్థులకు యాంటి ర్యాగింగ్‌పై అవగాహన కల్పించేందుకు యాంటీ ర్యాగింగ్ ఓరియంటేషన్ ,పోస్టర్ తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, ర్యాగింగ్ ను నివారించాల్సిన అవసరం కళాశాలలో అమలులో ఉన్న యాంటీ ర్యాగింగ్ నిబందనలు విద్యార్థుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సుచిత్ర సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని , తోటి విద్యార్థులను గౌరవిస్తూ స్నేహపూర్వకంగా వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. కళాశాలలను ర్యాగింగ్ రహిత విద్యాసంస్థగా తీర్చిదిద్దడంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం



కావాలని ఆమె పిలుపు నిచ్చారు. యాంటీ ర్యాగింగ్ ,డిసిప్లెస్ కమిటీ కన్వీనర్ డా. అశ్విని మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక తీవ్రమైన నేరమని ,ర్యాగింగ్ కు పాల్పడితే వారిపై నిబందనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ ,డిసిప్లిస్ కమిటీ సభ్యులు డా. మిథున్ ,డా. వినోద్, డా.సోలమన్, డా.వీరేందర్, డా.రవీందర్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# అభివృద్ధే లక్ష్యంగా మోదీ పాలన

### బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి



**ప్రజాపక్షం/రాంచంద్రాపురం :** దేశ ప్రదాని నరేంద్ర మోదీ రెండున్నర సంవత్సర ధశాబ్దాల రాజీకీయ ప్రస్థానం దేశ ప్రజల సంక్షేమం కోసమే అంకితమైందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి కొనియాడారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో అంకితబావంతో అరుదైన 25 ఏళ్లు పూర్తి చసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని చేపట్టిన నెల రోజుల సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో బాగంగా సంగారెడ్డి జిల్లా రాంచంద్రాపురంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రం వేదికగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రామచంద్రపురం అంగన్వాడీ కేంద్రంలో సేవలు, అందిస్తున్న అంగన్వాడీ టీచర్లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఏలా అందుతున్నాయి అనే దానిపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతుగా పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏలాంటి మధ్యవర్తులు ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి చేరుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు , బిజెపి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కృష్ణమూర్తి, మహిళా మోర్చా నాయకులు గీత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి పనితీరు అధ్వాన్నం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో జిల్లా ఆసుపత్రి బహుళ అంతస్తుల భవంన అలంకారప్రాయంగా మారగా, వైద్యులు, సిబ్బంది, తగిన సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గజ్వేల్ లోని జిల్లా ఆసుపత్రి, శిశు సంక్షేమ ఆసుపత్రులను తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నేతలు సందర్శించి వాటి పనితీరు ఎండగట్టారు. రూ.కోట్లు వెచ్చించి పెద్ద భవనాలు నిర్మించగా, సరిపడా వైద్య సిబ్బందిని నియమించకపోవడంతో వందలాదిగా వస్తున్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో అతిపెద్ద ఆసుపత్రి నిర్మాణం చేపట్టినప్పటినుండి సమస్యలు వెంటాడుతుండగా, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. దీంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతుండగా, స్థానిక ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు ఉంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ఆరోగ్య మంత్రి, జిల్లా మంత్రులు స్పందించి చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ

### మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్

**ప్రజాపక్షం/గజ్వేల్ః** రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్ మండలంలోని అంబర్ పేటలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఏడిఏ అనిల్ కుమార్, వ్యవసాయ అధికారి శేషశయనతో కలిసి శనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులను ఆర్థికంగా తీర్చిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ములుగు వ్యవసాయ సహాయ సంచాలకులు, అనిల్ కుమార్ మాట్లాడుతూ వర్గల్ మండల పరిధిలో వేరుశనగ పంట సాగుచేసే రైతులు సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్, సర్పంచులు వెంకటేష్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు



**ప్రజాపక్షం/గజ్వేల్ః** వర్గల్ పంచాయతీలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆత్మీయతకు ప్రతిరూపంగా నిలుస్తున్న మాజీ సర్పంచ్ తూంకుంట గోపాల్ రెడ్డి మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రలు పంపిణీ చేశారు. దసరా, బతుకమ్మ పండుగ పర్వదినాల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ ఆదర్శంగా నిలుస్తుండగా, గతంలో వైకుంఠ వాహనాన్ని వర్గల్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన పండుగ వేళ ప్రతి ఒక్కరూ సంతోషంగా గడపాలన్నది తన లక్ష్యమని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి ఒక్కరి కష్టాన్ని గుర్తించి గౌరవించడం తన బాధ్యతగా భావిస్తూ సేవలోనే ఎంతో సంతృప్తి, నిజమైన ఆనందం ఉంటుందని వివరించారు.

# ఆపన్నులకు అండగా ఎండిఆర్ ఫౌండేషన్



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ వృద్దుడు అనారోగ్యంతో రోడ్డుపై పడిపోయాడు, అతడితో ఉన్న తోటి వృద్దులు గమనించి వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ వృద్దుడు మృతి చెందాడు. అతడికి సంబందించిన కుటుంబ సభ్యులు ,బంధువులు ఎవరూ లేకపోవడంతో విషయం ఎండీర్ పౌండేషన్ దృష్టికి వచ్చింది. ఆ వృద్దుడికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంచర్ల మధు నాగరాజు నానమ్మ కంచర్ల సమ్మక్క ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చల్లగరిగ గ్రామంలో పార్టీ కార్యకర్త బోయిని సుమన్ తల్లి సారక్క మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. తనకు ఏ మాత్రం అవకాశం ఉన్న మృతుల కుటుంబాలకు అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, ఆనందం, ఎండి శంషోద్దీన్, ఉప్పుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలో రాజుపేట కేంద్రంగా రామచంద్రునిపేట గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం 3 కోట్ల 27 లక్షల రూపాయల నిధులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరు కావడంతో రాజుపేట పరిసర ప్రాంతాల ప్రజల విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుం ది. సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థ లాన్ని గుర్తించేందుకు రామచంద్రునిపేట గ్రామంలో స్థానిక తహసీల్దార్ రవీందర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేపట్టా రు.

## కప్పవాగు చెక్ డ్యామ్ పరిశీలన

**ప్రజాపక్షం/రాజుపేట:** మండల కేంద్రంలో ఉన్నా కప్పవాగు చెక్ డ్యామ్‌ని అధికారులు పరిశీలించారు. రైతులకు ఉపయోగకరంగా ఉండేలా చెక్ డ్యామ్ వద్ద అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి వాటికీ సంబదించిన అంచనాలను విధి విధానాలను పరిశీలించారు. అలాగే రాజుపేట గ్రామంలో ముసలమ్మ తోగు కారణంగా ముంపునకు గురవతున్న ప్రాంతాలను ఇరిగేషన్ అధికారులు పరిశీలించి ముంపు నివారణకు అవసరమైన ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం కొసం అంచనాలు సాంకేతిక విధి విధానాలను ఖరారు చేసే ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహనరావు, సిఎస్ శంకరయ్య, డిఇ వేణుగోపాల్, ఎఇ శనేష్కర్, శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

### ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐటిడిఏ ని ఏర్పాటు చేయాలని, నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ ఏరియా జాబితాలో చేర్చాలని అదేవిధంగా నాయకపోడు ఉప తెగకు, ప్రత్యేకత నెంబర్ కేటాయించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి అత్యంత (పివిజి) తెగల జాబితాలో చేర్చాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ, శ్రామిక భవన్‌లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం మేకల రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం, సచిన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివాసులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఐటీడిఏ లేక అదివాసులు అభివృద్ధికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్నారని అన్నారు, అదేవిధంగా అనేక గ్రామాలు అత్యధికంగా ఆదివాసులు ఉన్నప్పటికీ షెడ్యూల్ గ్రామాల జాబితాలో చేర్చకపోవడం వల్ల ఆదివాసుల భూములు ఆదిపత్య కులాలు అక్రమంగా లాక్కుంటా ఉన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీను, పోలం చిన్న రాజేందర్, పెద్ద శేఖర్, కాపుల విజయ్, ముఖ్య కార్యకర్తలు కోడి రాము, కౌశిక్ తదితరులు ఉన్నారు.

# 9న భూపాలపల్లిలో జాబ్ మేళా

### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అక్టోబర్ 9న భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ ప్రాంగణంలో భారీ ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 300లకు పైగా కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ మేళాకు వచ్చే గ్రామీణ యువత కోసం ఆర్టీఓ ఆధ్వర్యంలో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా నిరుద్యోగ యువతను గుర్తించి మేళాకు తరలించేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. పుష్ప గ్రాండ్, బిట్స్ స్కూల్స్ వద్ద రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూ హాళ్లు, నీడ, మంచినీరు, పారిశుధ్య సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రద్దీ నియంత్రణ, పార్కింగ్, భద్రతకు పోలీసు బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హతల ధ్రువపత్రాలు, అవసరమైన సర్టిఫికెట్లతో అక్టోబర్ 9న సమయానికి హాజరై ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# 11 నుండి ఓపెన్ పది, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

### అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. అక్టోబర్ 11 నుంచి 17 వరకు పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఐడీఓసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు అక్టోబర్ 23 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఉదయం 8.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. విద్యార్థులు సమయపాలన పాటించి, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డీఈఓ లలిత, జిల్లా వైద్యాధికారి డా॥ మధుసూదన్, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి

### ఎస్పి సిరిశెట్టి సంకీర్త్



**ప్రజాపక్షం/రేగొండ:** మండల స్థాయిలో ఉన్న పెండింగ్ కేసుల దర్యాప్తులను వేగవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త ఐపిఎస్ అన్నారు. మంగళవారం కొత్తపల్లి గోరీ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ తిలోక్‌నాథ్ రెడ్డి సమక్షంలో పోలీస్‌స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది వివరాల నిర్వహణ, కేసుల దర్యాప్తు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసు డైరీలు, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, ఆన్‌లైన్ క్రైమ్ రికార్డుల నిర్వహణ, సిసిటిఎన్ఎస్ తదితర అంశాలను ఎస్పి క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల నమోదు దర్యాప్తు, డిజిటల్ రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది వివరాలను తెలుసుకుని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలను సమయపాలనతో పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలు, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది ఎస్పికి స్టేషన్‌లో చేపడుతున్న విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితి ఇతర అంశాలపై వివరాలు అందించారు. ఎస్పి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన పోలిసింగ్ అందించాలని తెలిపారు.

## తండాలోకి పెద్ద ఎత్తున దుమ్ము

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** కంది మండలం ఎర్దనూర్ తండా పరిధిలోని జీఐ ర్యాంక్ క్రషర్ వద్ద భారీ స్థాయిలో బ్లాస్టింగ్ చేయడంతో తండాలోకి పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి , వచ్చి పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మద్యాహ్నం బ్లాస్టింగ్ తీవ్రతపై క్రషర్ యాజమాన్నాన్ని ప్రశ్నించేందుకు వెళ్లిన సేవాలాల్‌భవాని మాత మాదారులపై దాడి జరిగినట్లు ఆరోపణలు, వెల్లువెత్తాయి. గ్రామంలో దుమ్ము, ధూళి సమస్యపై క్రషర్ యాజమాన్యాన్ని ప్రశ్నించిన సమయంలో జీఐ ర్యాంక్ క్రషర్‌కు సంబందించిన మహిపాల్‌రెడ్డి అనే వ్యక్తి తమపై దాడి చేసి దుర్భాషలాడినట్లు మాలదారులు ఆరోపించారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. బ్లాస్టింగ్ కారణంగా గ్రామంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను ప్రశ్నించిన వారిపై దాడి చేయడం సరికాదని స్థానికులు పేర్కొన్నారు. ఘటనపై సంబందిత అధికారులు స్పందించి బ్లాస్టింగ్ నిబందనలు పాటిస్తున్నారా?లేదా? అనే విషయంపై విచారణ చేపట్టి ,బాద్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పోలీసు సిబ్బందికి రెయిన్ కోట్లు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది వర్షాకాలంలో సురక్షితంగా విధులు నిర్వహించేందుకు రెయిన్ కోట్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా ఎస్పి పరితోష్ ఫంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోను పోలీసు సిబ్బంది ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తున్నారని సిబ్బంది ఆరోగ్యం భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన రక్షణ సామాగ్రి ,ఉలెన్ బ్లాంకెట్స్ దశల వారీగా అందిస్తున్నామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించి మరింత సమర్థవంతంగా విదులు నిర్వహించేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ సిబ్బంది సంక్షేమానికి ప్రాదాన్యత ఇస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ సురేష్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదయ్య భౌతిక కాయానికి నివాళులు

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** ఈ సమాజంలో ఉన్న నిచ్చన మెట్ల కుల వ్యవస్థను ఎండ కడుతూ కుల రహిత సమాజం రావాలని అప్పుడే సమాజంలో అందరూ సమానంగా మన గలుగుతారని ఆకాంక్షించే తొలితరం అంబేద్కర్ వాది యాదయ్య అంత్యక్రియలు తన స్వగ్రామమైన పటాన్‌చెరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గత కొద్ది నెలలుగా డాక్టర్ యాదయ్య (77) అనారోగ్యంతో బాదపడుతూ చికిత్స పొందుతూ మంగళవారం రోజున తుది శ్వాస విడిచారు. తన స్వగ్రామమైన పటాన్‌చెరు లో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ వాదులు స్వీకరించిన బౌద్ధమతం ప్రకారంగా కుటుంబ సభ్యుల ఆమోదంతో అంత్యక్రియలు జరుపబడ్డాయి. ఈ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద యాదయ్య సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ వైద్యనాథ్, సమితా సైనిక దళ్ నాయకులు చంద్రయ్య, ఎస్సీ ఆర్‌పి ఎస్ నాయకులు రుద్రారం శంకర్, నేషనల్ సెక్రటరీ గణేష్, న్యాయవాది బలవంత్ శంకర్, పద్మారావు ఎండిఆర్ మధు, పలువురు ఉద్యమ కారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం

### సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**ప్రజాపక్షం/గణపురం:** ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని పిఎం శ్రీ మోడల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే బియ్యాన్ని అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గదుల్లో ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని విద్యార్థులు సర్పంచ్ రాధిక దృష్టి కి తీసుకువచ్చారు. తాత్కాలికంగా ఫ్యాన్లకు మరమ్మత్తులు చేయిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్ళి పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణగౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, రేగురి లక్ష్మారెడ్డి, దూడపాక దుర్గయ్య, గుర్రం తిరుపతిగౌడ్, తదితరులు ఉన్నారు.

## గంజాయి సేవించిన ఐదుగురు యువకులు డీ అడిక్షన్ కేంద్రానికి తరలింపు




**ప్రజాపక్షం/చిట్యాలః** గంజాయి సేవిస్తూ పట్టుబడిన ఐదుగురు యువకులను కోర్టు ఆదేశాల మేరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని డీ అడిక్షన్ వార్డుకు తరలించినట్లు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. ఈ నెల 3న జూకల్ శివారులో కెనాల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో గంజాయి సేవిస్తుండగా ఐదుగురిని పోలీసులు పట్టుకున్నారు. భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో ఎన్డిపిఎస్ చట్టం సెక్షన్ 27(బి) కింద కేసు నమోదు చేశారు. అనంతరం వారిని భూపాలపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డీ అడిక్షన్ కేంద్రంలో చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీనితో పోలీసుల ఆధ్వర్యంలో వారిని వరంగల్ ఎంజీఎం డీ అడిక్షన్ వార్డుకు తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. గంజాయి సరఫరా, విక్రయం, సేవనానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఆల్ ఇండియా అంబేద్ర్ యువజన సంఘం ఎల్కేశ్వరం గ్రామ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర అధ్యక్షుడు కె వినయ్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,రాష్ట్ర కార్యదర్శి లింగాల రామయ్య ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఆర్ల శ్యామ్ ప్రసాద్,ఉపాధ్యక్షుడు బోడ సందీప్,ప్రధాన కార్యదర్శి పల్లె సునీల్,కార్యదర్శి గద్దె రఘు,కోశాధికారి సకినాల నీలయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దె శ్రావణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పల్లె రాకేష్,పరిగె శివరాజ్,కోల రవిందర్,గద్దె రవి కిరణ్,మద్దెల తిరుపతి,సకినాల నితిన్,తోగరి అశోక్,మద్దెల శ్రీకాంత్ అను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకుడు లింగాల రామయ్య,మండల అధ్యేఉడు మెరుగు లక్ష్మ ణ్ స్థానిక నాయకులు నూతన కమిటీని శాలువాతో సత్కరించి సన్మానించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ,సిద్ధాంతాలను గ్రామస్థాయిలో బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.యువకులు,నాయకులు పాల్గొన్నారు.



## మోకాళ్ల నొప్పులు ఇంజెక్షన్లతో తగ్గుతాయనేది అపోహే

### సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ వినయ్ కుమార్




**ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ :** మోకాళ్ల నొప్పులు కేవలం ఇంజెక్షన్లతో పూర్తిగా తగ్గిపోతాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ఇలాంటి ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో వైద్యులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కీళ్లు, మోకాళ్ల నొప్పులతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, వీరికి శాశ్వత పరిష్కారం చూపేందుకు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయనితెలిపారు.అందుబాటులోకి అత్యుత్తమ రోబోటిక్ సర్జరీ యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో మోకాలి, కీళ్ల మార్పిడి, షోల్డర్ (భుజం) సమస్యల కోసం అత్యంత ఆధునికమైన పూర్తి స్థాయి రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలను అందుబాటులోకి తెచ్చినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ అడ్వాన్స్‌డ్ రోబోటిక్ ట్రీట్‌మెంట్ ద్వారా మోకాలి జాయింట్స్ ఎలాంటి వంకర లేకుండా, పూర్తిగా నార్మల్ స్థితికి వచ్చేలా నూటికి నూరు శాతం ఖచ్చితత్వంతో చికిత్స అందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.తక్కువ కోత.. కేవలం రెండు రోజుల్లోనే నడక సాధ్యం అవుతుందని తెలిపారు.అనుభవజ్ఞులైన సర్జన్ల నైపుణ్యం, రోబోటిక్ సాంకేతికత తోడుకావడం వల్ల సర్జరీ సమయంలో ఎముక కోతలు (బోన్ కట్స్) చాలా తక్కువగా ఉంటాయని వైద్యులు వివరించారు. దీని వల్ల రక్తస్రావం, నొప్పి చాలా తక్కువగా ఉండి, సర్జరీ జరిగిన కేవలం రెండు రోజుల్లోనే పేషెంట్‌ను సొంతంగా నడిపించడం జరుగుతుందని అన్నారు. అలాగే, కీళ్ల మార్పిడిలో సాధారణంగా వాడే స్టీల్ ఇంప్లాంట్స్‌కు భిన్నంగా.. అత్యంత నాణ్యమైన, సుదీర్ఘ కాలం మన్నికగా ఉండే ఆక్సినియం ఇంప్లాంట్స్ మరియు మెటల్ సిరామిక్ అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్స్‌ను మాత్రమే వినియోగిస్తున్నట్లు తెలిపారు.క్రీడా గాయాలకు ప్రత్యేక చికిత్సలు ఆర్థోపెడిక్ సేవలతో పాటు హిప్ జాయింట్ రీప్లేస్‌మెంట్, షోల్డర్ రీప్లేస్‌మెంట్ వంటి అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని వైద్య బృందం తెలిపింది. ముఖ్యంగా క్రీడాకారులకు అయ్యే గాయాలకు (స్పోర్ట్స్ ఇంజూరీస్) వేగవంతమైన చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. క్రీడా గాయాల బారిన పడిన వారు ఉదయం హాస్పిటల్‌కు వస్తే.. పరీక్షలు నిర్వహించి, అధునాతన పద్ధతిలో చికిత్స పూర్తి చేసి, సాయంత్రానికల్లా డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లేలా డేకేర్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వైద్యులు ఈ సమావేశంలో వెల్లడించారు.

## నాయీబ్రాహ్మణులకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు వినూత్న రీతిలో కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రతి సందర్భంలోనూ చేదోడువాదోడుగా నిలుస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి నాయీబ్రాహ్మణ సోదరులు వినూత్న రీతిలో కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు బలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి నాయీబ్రాహ్మణ షాప్, సెలూన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సెలూన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసిన ఎమ్మెల్యే చిత్రపటాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు.నాయీబ్రాహ్మణుల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి సంక్షేమం కోసం నిరంతరం అండగా నిలుస్తున్న ఎమ్మెల్యేకు తమ కృతజ్ఞతను చాటుకునేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయీబ్రాహ్మణ సోదరులు తెలిపారు.నాయీబ్రాహ్మణుల వృత్తి, సంక్షేమం, అభివృద్ధికి ఎమ్మెల్యే నాయిని అండగా నిలుస్తున్నారని, అందుకే ఆయన చిత్రపటాన్ని తమ వ్యాపార కేంద్రాల్లో ఏర్పాటు చేసుకుంటున్నామని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి శ్రీనివాస్, నాగవెల్లి సురేష్ కుమార్,తూముల సాంబయ్య, కురిమిళ్ల రమేష్, నాగవెల్లి కృష్ణ, సూరయ్య, కోడెపాక రాజేందర్, నడిగోటి నవీన్,నాయీబ్రహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు జంపాల యుగేందర్, మొగిలిచర్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

### అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించి పలు సూచనలు



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపూర్‌లోని ఆర్కాసాయికుంట బతుకమ్మ నిర్వహణ కోసం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంగళవారం పరిశీలించారు.స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థలంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారి తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చర్చించారు. ప్రజలకు, మహిళలకు ఉపయోగకరంగా ఉండేలా స్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమానికి అనువైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు.56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు, మహిళ అధ్యక్షురాలు అనిత, సీనియర్ నాయకులు మర్రి ప్రభాకర్, చింత రమేష్, సంధ్య, డివిజన్ ముఖ్య నాయకులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/చిట్యాలః** ప్రధానమంత్రి సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు చిన్ననాటి నుండే మెదడు చురుకుదనం, శారీరక అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ టీచర్ల కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.

## భద్రకాళీ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ నగరంలోని క్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 11 వ తేదీ నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తరపున చేపడుతున్న చర్యలను సిపి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, భద్రతా విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ, మట్టెవాడ, ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ ఇన్ స్పెకర్ లు, ఆలయ పాలక మండలి, అర్చకులు పాల్గొన్నారు.

## పుల్లూరు వేణు గోపాల్‌కు సన్మానించిన ఎస్‌టియు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ ను ఎస్‌టియు నేతలు వారి నివాసంలో కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది.ఎస్‌టియు నేతలు మాట్లాడుతూ ఉద్యోగులు సామాజిక సేవలో కూడా ముందు వరుసలో ఉంటారని,రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ చేబట్టే అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నామని, నూతన పాలకవర్గానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భీమనాథుని రవి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ఆట సదయ్య రాష్ట్ర పూర్వ ఆర్థిక కార్యదర్శి, రూపిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర పూర్వ ఆర్థిక కార్యదర్శి, కామగోని రాంబాబు హన్మకొండ జిల్లా అధ్యక్షులు, వేమునూరి రాంబాబు హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, నాగరాజు దానం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/చిట్యాలః** మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు భూపాలపల్లిలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ మండలంలోని గ్రామాల యూత్ అధ్యక్షులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి అనంతరం కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో భూపాలపల్లి యువతకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 09న భూపాలపల్లిలోని పుష్పగ్రాండ్‌లో సుమారు 300 కంపెనీలతో ప్రతినిధులతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. వివిధ కంపెనీల్లో అనేక ఉద్యోగ అవకాశాలు అభ్యర్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు అర్హత సాధించిన వారికి అక్కడికక్కడే ఎంపికైన వారికి తక్షణమే జాయినింగ్ లెటర్ అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఈ అవకాశం వరమని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగొండ చిరంజీవి, బొమ్మ కిరణ్, తీగల నాగరాజు, కంచు శ్రీకాంత్, గోల్కొండ నాగరాజు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.